వీడియో ట్రాన్ స్క్రిప్ట్/Video Language Guide Transcript
(Title) తెలుగు/Telugu: 2020 ఆన్లైన్ జనాభా గణన పూర్తి చేయడానికి వీడియో మార్గదర్శి
(Description) ఈ తెలుగు వీడియో ఇరవై-ఇరవై జనాభా గణన గురించి మీకు పరిచయం చేస్తుంది, ఆన్లైన్ ప్రశ్నావళి యొక్క శీఘ్ర అవలోకనాన్ని అందిస్తుంది, మరియు ఇంగ్లీష్ లో ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి మీకు సాయపడుతుంది.

ఇరవై-ఇరవై జనాభా గణన కు స్వాగతం!

ఈ తెలుగు వీడియో ఇరవై-ఇరవై జనాభా గణన గురించి మీకు పరిచయం చేస్తుంది, ఆన్లైన్ ప్రశ్నావళి యొక్క శీఘ్ర అవలోకనాన్ని అందిస్తుంది, మరియు ఇంగ్లీష్ లో ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి మీకు సాయపడుతుంది.

ఇరవై-ఇరవై జనాభా గణన సంయుక్త రాష్ట్రాలలో నివసిస్తున్న ప్రతి వ్యక్తి లెక్కింపు.

జనాభా గణన యు.ఎస్. రాజ్యాంగం ద్వారా అవసరం, ఇది ప్రతి పది సంవత్సరాలకు ఒక్కసారి జరుగుతుంది.

ఇరవై-ఇరవై జనాభా గణన చాలా ముఖ్యమైనది. కాంగ్రెస్‌లో ప్రతి రాష్ట్రానికి ఎన్ని సీట్లు ఉండాలని తెలుసుకోవడానికి మీ సమాధానాలు సాయపడతాయి ...

ప్రతి సంవత్సరం కమ్యూనిటీస్‌లో ఆరు వందల డెబ్బై ఐదు బిలియన్ డాలర్ల ఫెడరల్ ధన సమకూర్పు ని ఏ విధంగా ఖర్చు పెట్టాలనే దానిపై నిర్ధేశించడం జరుగుతుంది.

ఇరవై-ఇరవై జనాభా గణన ఎంతో తేలికైంది. ఈ ప్రశ్నలు పూర్తి చేయడానికి మీకు కేవలం పది నిమిషాలు మాత్రమే పడుతుంది.

మీరు కంప్యూటర్, టాబ్లెట్, లేదా మొబైల్ ఫోన్ నుంచి - రోజు యొక్క ఇరవై నాలుగు గంటల్లో ఎప్పుడైనా ఆన్లైన్ లో ప్రతిస్పందించవచ్చు.

మీరు ఫోన్‌పై, లేదా కాగితం ప్రశ్నావళిని ఉపయోగించి కూడా స్పందించవచ్చు.

మీరు స్పందించినట్లయితే, మిమ్మల్ని సందర్శించేందుకు జనాభా గణన బ్యూరో ఇంటర్వ్యూ చేసే వ్యక్తిని మేము పంపాల్సిన అవసరం ఉండదు. మీరు ఆలస్యంగా స్పందించినా, లేదా మాకు ఏవైనా ఫాలో అప్ ప్రశ్నలు ఉన్నా, లేదా ఇతర సర్వేల కొరకు ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని సందర్శించవచ్చు.

మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది.

మీ సమాధానాలకు ఫెడరల్ చట్టం యొక్క రక్షణ ఉంటుంది. కేవలం గణాంకాలను రూపొందించడం కొరకు మాత్రమే మీ సమాధానాలు ఉపయోగించుకోవడం జరుగుతుంది మరియు ఏ ప్రభుత్వ ఏజెన్సీగానీ లేదా కోర్టుగానీ మీ సమాచారాన్ని మీకు వ్యతిరేకంగా ఉపయోగించ జాలవు.

ఇప్పుడు, మేం ఇంటర్నెట్ ప్రశ్నావళి యొక్క క్విక్ టూర్‌కి మిమ్మల్ని తీసుకెళతాం. వీడియోలో తరువాత దశలవారీ ఆదేశాలు అందించబడతాయి.

మీరు “my2020census.gov,” ని సందర్శించేటప్పుడు

మీకు మెయిల్ చేయబడ్డ లేదా మీ ఇంటి వద్ద ఇచ్చిన మెటీరియల్స్ నుంచి జనాభా గణన ఐడి లేదా Census ID ఉపయోగించి మీరు లాగిన్ చేస్తారు.

మేం మిమ్మల్ని వీటిని అడుగుతాము:

మీ చిరునామాని ధృవీకరించండి

మీ పేరు మరియు ఫోన్ నెంబరు ఇవ్వండి.

తరువాత, ఏప్రిల్ ఒకటి, ఇరవై ఇరవై నాటికి ఈ చిరునామా వద్ద ఎంతమంది వ్యక్తులు జీవిస్తారు లేదా ఉంటారో లెక్కించమని మిమ్మల్ని మేము కోరుతాం.

మరియు ఈ చిరునామాలో జీవించే లేదా ఉండే ప్రతి వ్యక్తి పేరును జాబితా చేయండి.

మిస్ అయిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారిని జోడించమని
మేము మీకు గుర్తు చేస్తాం.

గృహం సొంతమా లేదా అద్దెదా అని అడుగుతాం,

మరియు ఎవరు గృహం స్వంతదారులు లేదా అద్దెకు
ఇస్తున్నారని అడుగుతాం.

మేం ప్రతి వ్యక్తికి సంబంధించి అడుగుతాం:

లింగం,

పుట్టిన తేది మరియు వయస్సు,

హిస్పానిక్, లాటినో లేదా స్పానిష్ మూలం,

మరియు జాతి.

చిరునామా వద్ద ఒకరి కంటే ఎక్కువ మంది వ్యక్తులు
ఉన్నట్లయితే, వారు గృహస్థుడితో ఎలాంటి సంబంధం ఉంది
అని మేము అడుగుతాం.

చివరిగా, ఎవరైనా కొన్ని సార్లు ఇతర చిరునామాలో ఉంటారా అని మేం అడుగుతాం.

మీరు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్లయితే, ఇప్పుడు

“m y 2 0 2 0 c e n s u s . g o v”కు వెళ్లండి.

ఆన్లైన్ ప్రశ్నావళి ఇంగ్లీష్ మరియు పన్నెండు- ఇంగ్లీష్ కానీ భాషలలో లభ్యమవుతుంది. భాషను ఎంచుకోవడానికి గ్లోబ్ లేదా మ్యాప్ ఐకాన్ మీద క్లిక్ చేయండి మరియు భాష పేరును ఎంచుకోండి లేదా ఏదైనా స్క్రీన్ యొక్క దిగువన భాష పేరును ఎంచుకోండి.

జాబితా చేయబడని భాష కొరకు మీరు చూస్తున్నట్లయితే ఆందోళన చెందవద్దు. ఈ వీడియో దశలవారీ డెమానిస్ట్రేషన్‌ని చూపుతుంది. చూస్తూ ఉండండి!

ఇరపై-ఇరపై జనాభా గణన ను ఒక్క సెషన్‌లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు విడిచిపెట్టినట్లయితే, మీరు మళ్లీ ప్రారంభించాల్సి ఉంటుంది.

లాగిన్ చేయడానికి, “Start Questionnaire” ఎంచుకోండి.

ముందుగా, మీ పన్నెండు-అంకెల జనాభా గణన ఐడి లేదా Census ID ని నమోదు చేయండి.

మీ చిరునామాకు మెయిల్ చేసినా లేదా మీ ఇంటి వద్ద అందించిన మెటీరియల్స్‌లో మీ పన్నెండు-అంకెల జనాభా గణన ఐడి లేదా Census ID ఉంటుంది.

ఒకవేళ మీకు పన్నెండు-అంకెల జనాభా గణన ఐడి లేదా Census ID లేనట్లయితే, లాగిన్ బటన్‌కు దిగువన ఉండే లింక్‌ని ఎంచుకోండి మరియు మీ చిరునామా గురించి కొన్ని అదనపు ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. మీరు ఇంకా స్పందించగలుగుతారు.

తరువాత, మీరు చూపించబడ్డ చిరునామాకు ఇరవై-ఇరవై జనాభా గణన ప్రశ్నావళిని మీరు పూర్తి చేస్తున్నట్లుగా ధృవీకరించండి.

అవును కొరకు “Yes” లేదా లేదు కొరకు “No” ఎంచుకోండి.

ఒకవేళ మీరు ఏప్రిల్ ఒకటి నాటికి ఈ చిరునామా వద్ద ఉంటున్నట్లయితే, అవును ఎంచుకోండి. లేనట్లయితే, లేదు అని ఎంచుకోండి.

“Next” బటన్ మిమ్మల్ని ముందుకు తీసుకెళుతుంది, మరియు “Previous” బటన్ మిమ్మల్ని వెనక్కి తీసుకెళుతుంది.

మీ బ్రౌజర్‌పై ఫార్వర్డ్ లేదా బ్యాక్ బటన్‌లను ఉపయోగించవద్దు, అలా జరిగితే మీరు మళ్లీ ప్రారంభించాల్సి ఉంటుంది.

తరువాత, మీ పేరు మరియు టెలిఫోన్ నెంబరు నమోదు చేయండి. దయచేసి మీ పేరును ఇంగ్లీష్ అక్షరాల్లో ఇవ్వండి.

కొన్ని సార్లు, మీ సమాధానం ను తనిఖీ చేయమని లేదా అదనపు సమాచారాన్ని నమోదు చేయమని మిమ్మల్ని కోరుతూ స్క్రీన్ మీద ఒక సందేశం కనిపించవచ్చు.

"Next" బటన్ ఎంచుకోవడానికి ముందు మీరు నమోదు చేసిన దానిని సమీక్షించండి.

ఏప్రిల్ ఒకటి, ఇరవై-ఇరవై నాటికి మీతో సహా ఈ చిరునామా వద్ద జీవించే లేదా ఉండే వ్యక్తుల సంఖ్యను నమోదు చేయండి. (ప్రశ్నలకు సాయపడేందుకు అండర్‌లైన్ చేయబడ్డ నీలం లింకులపై క్లిక్ చేయండి.)

వ్యక్తులు సాధారణంగా ఎక్కడ జీవిస్తారు మరియు నిద్రిస్తారో అక్కడ లెక్కిస్తున్నారని ధృవీకరించుకోండి. ఒకవేళ ఎవరికైనా

సాధారణ నివాసం లేనట్లయితే, ఏప్రిల్ ఒకటి న వారు ఎక్కడ ఉంటారో అక్కడ లెక్కించండి.

శిశువులు మరియు అన్ని వయస్సుల పిల్లలను చేర్చండి,

దగ్గర లేదా ఉమ్మడి కుటుంబ సభ్యులు,

మీకు సంబంధం లేని వ్యక్తులు,

మరియు జీవించడానికి శాశ్వత స్థలం లేకుండా ఇక్కడ ఉండే వ్యక్తులు.

ఎవరైనా వ్యక్తులు సంవత్సరంలో ఎక్కువ సమయం ఈ చిరునామాకు దూరంగా ఉండే వారిని చేర్చవద్దు.

ఇటువంటి వారు - కళాశాల విద్యార్థులు;

సైనిక దళ సిబ్బంది;

నర్సింగ్ హోమ్, మెంటల్ ఆసుపత్రి, జైలు, బందిఖానా, డిటెన్షన్ సెంటర్ మొదలైన వాటిలో ఉండే వ్యక్తులు;

లేదా సాధారణంగా మరెక్కడైనా జీవించే మరియు నిద్రిస్తూ చూడటానికి వచ్చిన వ్యక్తి. ఈ వ్యక్తులు వేరే విధానాల్లో లెక్కించబడతారు.

తరువాత, ఈ చిరునామాలో జీవించే లేదా ఉండే ప్రతి వ్యక్తి పేరును జాబితా చేయండి.

మరింత మంది వ్యక్తులను జోడించడానికి, “Add another person” అనే బటన్ ఎంచుకోండి.

ఏప్రిల్ ఒకటి నాటికి ఈ చిరునామాలో ఉండే ఏ వ్యక్తిని మేము మిస్ కాకూడదు అని.

ఒకవేళ ఇక్కడ నివసించే ఎవరినైనా చేర్చడాన్ని మీరు మర్చిపోయినట్లయితే, అవును కొరకు “Yes” ఎంచుకోండి మరియు వారి పేర్లను నమోదు చేయండి.

లేనట్లయితే, లేదు కొరకు “No” ఎంచుకోండి.

ఇప్పుడు, ఈ చిరునామా వద్ద గృహం గురించి తరువాత రెండు ప్రశ్నలకు మీరు సిద్ధమవుతున్నారు.

ఏప్రిల్ ఒకటి నాటికి, ఈ చిరునామా వద్ద గృహం, అపార్ట్మెంట్, లేదా సంచార గృహము:

మీరు గానీ గృహంలో నివసిస్తున్న వారిలో ఎవరైనా తనఖా లేదా రుణం ద్వారా సొంతం చేసుకున్నారా(గృహ ఈక్విటీ రుణం తో సహా)

మీరు గానీ గృహంలో నివసిస్తున్న వారిలో ఎవరైనా ఫ్రీ మరియు క్లియర్ టైటిల్‌తో కొన్నారా (తనఖా లేదా రుణం వంటివి లేకుండా),

అద్దెకు

లేదా అద్దె చెల్లింపు లేకుండా నివసిస్తున్నారా.

తరువాత, ఈ గృహం, అపార్ట్మెంట్, లేదా సంచార గృహము యొక్క యజమానులు లేదా అద్దెదారుల యొక్క పేర్లను ఎంచుకోండి.

తరువాత, మీరు ఇంతకు ముందు జాబితా చేసిన ప్రతి వ్యక్తి గురించి కొన్ని ప్రశ్నలు అడుగుతాం.

ముందుగా, మేము వ్యక్తి పురుషుడా ...

లేదా స్త్రీ అని అడుగుతాం

ఈ వ్యక్తి జన్మించిన నెల, రోజు, మరియు సంవత్సరాన్ని నమోదు చేయమని మేం అడుగుతాం.

కనిపించే వయస్సు ఏప్రిల్ ఒకటి, ఇరవై-ఇరవై నాటికి కరెక్ట్‌గా ఉన్నట్లుగా ధృవీకరించుకోండి.

తరువాత, మేం హిస్పానిక్ మూలం లేదా జాతి గురించి అడుగుతాం.

దయచేసి ఇది మరియు తరువాత ప్రశ్న రెండింటికి సమాధానం ఇవ్వండి.

ఈ వ్యక్తి హిస్పానిక్, లాటినో లేదా స్పానిష్ మూలానికి చెందిన వాడు కాదని ఎంచుకోండి ...

మెక్సికన్, మెక్సికన్ అమెరికన్, లేదా చికానో ...

ప్యూరేటో రికన్ ...

క్యూబన్ ...

లేదా మరో హిస్పానిక్, లాటినో లేదా స్పానిష్ మూలం.

ఒకవేళ మీరు చివరి సమాధానం ఎంచుకున్నట్లయితే, దిగువ బాక్స్‌లో మరిన్ని వివరాలను నమోదు చేయండి.

తరువాత, మేము జాతి గురించి అడుగుతాం. దయచేసి ఒకటి లేదా ఎక్కువ చెక్‌బాక్సులను ఎంచుకోండి.

తెల్ల వారు

నల్ల వారు లేదా ఆఫ్రికన్ అమెరికన్

అమెరికన్ ఇండియన్ లేదా అలాస్కా నేటివ్

చైనీస్

ఫిలిప్పీనో

ఆసియన్ ఇండియన్

వియత్నామీస్

కొరియన్

జపనీస్

ఇతర ఆసియన్

స్థానిక హవాయియన్

సమోవన్

చామోర్రో

ఇతర పసిఫిక్ ద్వీపానికి చెందిన వారు

లేదా కొన్ని ఇతర జాతి

ఇలా కనిపించే బాక్స్ లలో వివరణాత్మక పుట్టిన మూల స్థలాన్ని టైపు చేయండి.

ఈ ప్రశ్నను అదనపు వ్యక్తులు కూడా చూస్తారు:

ఈ వ్యక్తి గృహస్థుకి ఏ విధంగా సంబంధించినవాడు?

ఎంచుకోండి: వ్యతిరేక లింగం భర్త, భార్య, లేదా జీవిత భాగస్వామి ...

వ్యతిరేక లింగం అవివాహిత భాగస్వామి ...

స్వలింగ భర్త, భార్య, లేదా జీవిత భాగస్వామి ...

స్వలింగ అవివాహిత భాగస్వామి ...

సొంత కుమారుడు లేదా కుమార్తె ...

దత్త పుత్రుడు లేదా పుత్రిక ...

సవితి పుత్రుడు లేదా సవితి పుత్రిక ...

సోదరుడు లేదా సోదరి

తండ్రి లేదా తల్లి

మనుమడు

అత్తమామ

అల్లుడు లేదా కోడలు

ఇతర బంధువు

గదిలో కలిసి జీవించే లేదా గృహంలో కలిసి జీవించే వ్యక్తి లేదా

Roommate or housemate

పెంపుడు బిడ్డ లేదా foster

లేదా బంధువు కాని ఇతర వ్యక్తి

మనము దాదాపు పూర్తి చేసాము!

కొంతమంది ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో నివసిస్తున్నారు లేదా ఉంటారు, మరియు ప్రతి ఒక్కరూ ఒక్కసారి మాత్రమే లెక్కించబడేలా మనము నిర్ధారించుకోవాలి.

సాధారణంగా వేరే ఎక్కడైనా నివసించే లేదా ఉండే వారి పేరును ఎంచుకోండి.

లేకపోతే, “None of the above” ఎంచుకోండి

ఒకవేళ ఒక వ్యక్తి సాధారణంగా నివసిస్తుంటే లేదా మరెక్కడైనా ఉంటే, కింద వాటి నుంచి ఎందుకు అనే కారణాన్ని ఎంచుకోండి

…

తల్లిదండ్రులు, తాత, అమ్మమ్మ, లేదా ఎవరైనా వ్యక్తితో ఉండాలి

…

కళాశాలకి హాజరు అవ్వడానికి …

సైనిక నియామకం కోసం ...

ఉద్యోగం లేదా వ్యాపారానికి దగ్గరగా ఉండటానికి ...

ఒక నర్సింగ్ హోమ్ లేదా సమూహ గృహంలో ...

జైలు లేదా బందిఖానాలో ...

సీజనల్ లేదా సెకండ్ రెసిడెన్స్ లో ...

లేదా ఇతర కారణాలు.

మంచి పని! ఇప్పుడు మీరు మీ సమాధానాలు పంపడానికి సిద్ధంగా ఉన్నారు. ఇరవై-ఇరవై జనాభా గణన పూర్తి చేయడానికి “Submit Questionnaire” ఎంచుకోండి.

మీరు మీ చిరునామా మరియు నేటి తేదీతో నిర్ధారణ పేజీని చూస్తారు.

అంతే! మీరు ఇరవై-ఇరవై జనాభా గణన ఆన్లైన్ పూర్తి చేశారు!

ధన్యవాదాలు! మీరు ఇప్పుడు వెబ్ బ్రౌజర్‌ని మూసేయవచ్చు.

ఈ వీడియోని, లేదా ఇతర భాషల్లో ఇలాంటి వీడియోలను పంచుకోవడానికి, దయచేసి ఇరవై-ఇరవై census చుక్క gov స్లాష్ languagesని సందర్శించండి.